Linga Bhairavi

# మరణించిన వారికి చేసే కర్మలు

## వ్యక్తిగతంగా లేదా ఆన్‌లైన్‌లో

"జీవించి ఉన్న వారి పట్ల మనకు బాధ్యతలు ఉన్నట్టే, మరణించిన వారి పట్ల కూడా ఉంటాయి. మరణం సంభవించిన కొద్దికాలం వరకు మరణించిన వారిపై ప్రభావం చూపించే అవకాశం ఉంటుంది."
– సద్గురు



## బతికున్న ఇంకా చనిపోయిన వారి పట్ల శ్రద్ధ వహించడం

కోయంబత్తూరులోని లింగ భైరవిని, మరణించిన వారి కోసం కొన్ని క్రతువులు నిర్వహించడానికి శక్తి కేంద్రంగా ఉపయోగిస్తారు. జీవించి ఉన్నవారికి, మరణించిన వారికి కూడా మేలు కలిగేలా రక్త సంబంధీకుల మధ్య ఉన్న రుణానుబంధం కరిగిపోవడానికి ఈ ప్రక్రియలు ఉద్దేశించబడ్డాయి.

**సద్గురు:** "భారతీయ సంస్కృతిలో మేము ఎప్పుడూ ఒక వ్యక్తి మరణించాక, రుణానుబంధం తీరిపోవాలని కోరుకుంటాం, ఎందుకంటే గతానికి తనదైన శక్తి ఉంటుందని మాకు తెలుసు. మీరు దాని నుండి విముక్తి పొందకపోతే, నిన్న మీ రేపటిని శాసిస్తుంది. ఈ ముద్రణలు మీ మనసులో మాత్రమే కాదు, మీ శరీరంలో, మీ శక్తులలో కూడా ఉంటాయి. కాబట్టి, మరణానంతర కర్మలలో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, మీరు వీటి నుండి విముక్తి పొందాలి."

మరణించిన వారి కోసం లింగ భైరవి వద్ద  కర్మలు చేసిన తర్వాత కూడా, స్థానిక అర్చకులచే ఇంట్లో కర్మలు (శ్రాద్ధం) నిర్వహించవచ్చు.



# కాలభైరవ కర్మ

ఈ కర్మను మరణం తర్వాత ఒక నిర్దిష్ట సమయంలో దేవి అనుగ్రహాన్ని ఆవాహన చేసి, లింగ భైరవి, నిరకాయ స్థానం (ఈ ఉద్దేశ్యం కోసం రూపొందించిన నీటి కొలను) రెండింటిలోనూ నిర్వహిస్తారు. ఇది సహజ మరియు అసహజ మరణాలకు ఒక విధమైన ప్రశాంతతను, ఆహ్లాదకరమైన మార్పును తీసుకొస్తుంది.

## మరణించిన స్వభావాన్ని బట్టి కాల పరిమితులు

ఈ ప్రక్రియను, మరణించిన తర్వాత ఒక నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయాలి. ఇది మరణించిన స్వభావాన్ని బట్టి 14 నుండి 90 రోజుల వరకు, లేదా ఏ కాల పరిమితి లేకుండా, ఎప్పుడైనా చేయొచ్చు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి..



## కావలసినవి:

- మరణించిన వారి ఫోటో (జీవించి ఉన్నప్పటిది)
- ఒక వస్త్రం (లోదుస్తులు, చీరలు, మరియు మరణించినప్పుడు ధరించిన బట్టలు తప్ప)
- మరణించిన వారి రక్త సంబంధీకులు, వీలైతే తప్పకుండా ఈ ప్రక్రియకు హాజరు కావాలి.
- మృత శిశువులు పుట్టినప్పుడు లేదా గర్భస్రావాలకు (గర్భం దాల్చిన 48 రోజుల తర్వాత జరిగేవి), ఆ గర్భధారణ సమయంలో తీసిన తల్లి ఫోటో అవసరం. లభ్యం కాకపోతే, తల్లి ఏ ఇతర ఫోటో అయినా సరే.

## గమనిక:

- ఈ ప్రక్రియ తర్వాత మరణించిన వారి కుటుంబానికి అస్థి ప్రసాదం అందుతుంది.
- కాలభైరవ కర్మ మరణించిన వారికి మాత్రమే, జీవించి ఉన్నవారికి కాదు.
- ఈ ప్రక్రియ జంతువులు, పెంపుడు జంతువుల కోసం కాదు.

మరిన్ని వివరాల కోసం
QR కోడ్‌ని స్కాన్ చేయండి.
**bhairavi.co/karma**



# కాలభైరవ శాంతి

ఈ కర్మను మరణానంతరం ఎప్పుడైనా చేయవచ్చు, ముఖ్యంగా కాలభైరవ కర్మకు గడువు దాటి పోయినప్పుడు. ప్రతి అమావాస్య అర్ధరాత్రి సంధ్యా సమయంలో దీన్ని నిర్వహిస్తారు. దీన్ని ప్రతి నెల లేదా ప్రతి సంవత్సరం చేయవచ్చు.
వార్షిక కాలభైరవ శాంతి ప్రక్రియ మహాలయ అమావాస్య రోజున కూడా జరుగుతుంది.

## కావలసినవి:

- మరణించిన వారి ఫోటో (గ్రూప్ ఫోటో కాదు) (వారు జీవించి ఉన్నప్పటిది)
- పేరు, పుట్టిన తేదీ లేదా పుట్టిన సంవత్సరం ఖచ్చితమైనది, మరణించిన తేదీ లేదా మరణించిన సంవత్సరం ఖచ్చితమైనది (లేదా) మరణించిన వారి తల్లిదండ్రుల పేర్లు
- మృత శిశువులు పుట్టినప్పుడు లేదా గర్భస్రావాలకు (గర్భం దాల్చిన 48 రోజుల తర్వాత జరిగేవి), ఆ గర్భధారణ సమయంలో తీసిన తల్లి ఫోటో అవసరం. లభ్యం కాకపోతే, తల్లి ఏ ఇతర ఫోటో అయినా సరే.

---

## గమనిక:

- గర్భిణులు లేదా రుతుస్రావంలో ఉన్న మహిళలు కాలభైరవ శాంతి ప్రక్రియకు రాకపోవడం మంచిది, ఎందుకంటే అది వారి శ్రేయస్సుకు అనుకూలం కాదు.
- తదుపరి 12 నెలల కోసం లేదా 10 సంవత్సరాల కోసం ఒకేసారి ఈ ప్రక్రియకు నమోదు చేసుకోవచ్చు.

మరిన్ని వివరాల కోసం
QR కోడ్‌ని స్కాన్ చేయండి.
bhairavi.co/shanti

# అగ్ని అర్పణం

గత తరాలకు, తెలిసిన లేక తెలియని వారికి, మన జీవనానికి పోషణనిచ్చిన వారికి కృతజ్ఞతగా లింగ భైరవికి అగ్ని రూపంలో చేసే ఒక పవిత్ర సమర్పణ. కాలంతో పేర్లు, ఇతర వివరాలు కోల్పోయిన వారితో సహా, మరణించిన బంధువులందరికీ అగ్ని అర్పణం చేయవచ్చు.

ఈ సమర్పణ మహాలయ అమావాస్య (సెప్టెంబర్-అక్టోబర్), మౌని అమావాస్య (జనవరి-ఫిబ్రవరి) మరియు ఆషాఢ అమావాస్య (జూలై-ఆగస్టు) రోజుల్లో అందుబాటులో ఉంటుంది.

మరిన్ని వివరాల కోసం
QR కోడ్‌ని స్కాన్ చేయండి.
**bhairavi.co/agni**



# మహాలయ అమావాస్య

సంప్రదాయంలో, ఈ రోజుకు చాలా ప్రాముఖ్యత ఉంది, ఎందుకంటే ఇది పితృ పక్షం ముగింపును సూచిస్తుంది. ఈ సమయంలో, మన జీవనానికి తోడ్పడిన గత తరాల వారందరికీ సమర్పణలు చేస్తారు. మహాలయ అమావాస్య రోజున లింగ భైరవి వద్ద  ఒక ప్రత్యేక వార్షిక కాలభైరవ శాంతిని నిర్వహిస్తారు.

"మహాలయ అమావాస్య అనేది మన పూర్వీకుల నుండి జన్యుపరంగా మనల్ని మనం దూరం చేసుకోవాల్సిన రోజు. మనం వారిని, వారి సహకారాన్ని అభినందిస్తాం, కానీ మనం మన స్వంత జీవితాలను గడపడానికి వారి ప్రభావానికి పరిమితులు విధించాలి."

– సద్గురు

భక్తులు ఈ రోజున దేవికి వివిధ ఆన్‌లైన్ లేదా ప్రత్యక్ష సమర్పణలు చేసే అవకాశం కూడా ఉంది.

మరిన్ని వివరాల కోసం
QR కోడ్‌ని స్కాన్ చేయండి.
**bhairavi.co/ma**



# అనుభవాలు

“నాకున్న ఒక్కగానొక్క కొడుకు చనిపోయాడు. చిన్నప్పుడు పేదరికంలో బతికాను. ఈరోజు, నా కొడుకు బాగా జీవించడానికి ఇల్లు, డబ్బు, అన్నీ ఉన్నప్పటికీ, వాడు లేడు. కన్నతల్లిగా, వాడు లేకపోవడం శూన్యంగా, భారంగా అనిపించింది. నేను ఎప్పుడూ కర్మలు లేదా పూజలు చేసే వ్యక్తి కానప్పటికీ, నా కొడుకు ఆత్మశాంతి కోసం ఏదైనా చేయాలనుకున్నాను. కాలభైరవ కర్మ చేయడం ద్వారా, వాడికి ప్రశాంతమైన వాతావరణం ఏర్పడింది, ఆ తర్వాత, నాకు కొంచెం ప్రశాంతంగా అనిపిస్తోంది. నా కుటుంబంలోని వారు కూడా నా ముఖంలో మార్పును గమనిస్తున్నారు.”

**శ్రీమతి అరుణ కందసామి, కరూర్**

“మా అమ్మ ఆత్మశాంతి పొందాలని మేము అనుకునేవాళ్ళం. అందుకే, మేము కాలభైరవ కర్మ చేశాము. కర్మలు చేస్తున్నప్పుడు, నా శరీరానికి, మనసుకి చాలా తేలికగా అనిపించింది. సాధారణంగా, మగపిల్లలు మాత్రమే కర్మ చేయగలరు, కానీ వారు ఈ అవకాశాన్ని స్త్రీలకు కూడా కల్పించారు. నా తల్లి కోసం ఇది చేయగలిగినందుకు చాలా సంతృప్తిగా అనిపించింది.”

**శ్రీమతి ఎల్. లక్ష్మి, చెన్నై**

ఈశా యోగా సెంటర్ కోయంబత్తూర్‌లో మీ బసను బుక్ చేసుకోండి:
**cottage.isha.in**


**Shri Yogini Trust,**
Linga Bhairavi, Poondi,
Coimbatore - 641114, India

info@lingabhairavi.org
+91 83000 83111
lingabhairavi.org